

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 పేజీలు 8

# ప్రభుత్వ వైద్యులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వివిధ యజమాన్యాల కింద పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులు కలిసికట్టుగా, సమన్వయం తో పనిచేయడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఇంకా ఉత్తమ సేవలను అందించవచ్చని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.ప్రభుత్వాసు పత్రులకు వచ్చే రోగుల సమస్యలను గుర్తించి వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఉద్దేశించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాలల అధిపతులతో సమన్వ య సమావేశాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నల్గొండ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేసేందుకు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా నే గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా మూడు ప్రధాన విభాగాల అధిపతులతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రస్తుతం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాల ద్వారా డాక్టర్లు అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, అయితే ఇంకా బాధ్యతతో చేయడం ద్వారా ఇంకా మంచి సేవలు అందించవచ్చని అన్నారు . వైద్యులకు ఎదురయ్యే సవాళ్లను గుర్తించి వాటిని ఎలా పరిష్కరించాలో ఆలోచించాలన్నారు. ఇందుకుగాను ఇలాంటి సమన్వయ సమావేశాలు బాగా ఉపయోగపడ తాయని తెలిపారు. మెరుగైన సేవలు అందించడానికి గాను ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను భర్తీ చేయడం, సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించుకోవడం, తద్వారా, ప్రైవేటు ఆసుపత్రులతో పోటీపడి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మెలిగే పద్ధతి, బాధ్యత ఇవన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల (మిగతావార్త 2వ పేజీలో)

# ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

మిర్యాలగూడ, మేజర్ న్యూస్ :



భూభారతి కేసుల పరిష్కారం లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారు లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. మండలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములపై తహశీల్దార్ తో విచారించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి తనిఖీ చేసిన తర్వాత తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చట్ట ప్రకారం ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు, గతం లో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములలో సాగు చేసుకుంటున్న రైతులు, కౌలు రైతులు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించేందుకు తహశీల్దార్లు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ లు రామకృష్ణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తిరుమలగిరి, మేజర్ న్యూస్: 2 వ పురపాలక సంఘం సాధారణ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం తిరుమలగిరి ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నరసింహాతో కలిసి బిఎల్ఓ, ఆర్ ఓ, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, జోనల్ ఆఫీసర్ లతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు అవగాహన మరియు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు (మిగతావార్త 2వ పేజీలో

# అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు క్లీన్ స్వీప్ చేయబోతున్నాం

**బిజెపి, బి ఆర్ఎస్ లకు ఓటేస్తే వృథా అవుతుంది**
**సన్న బియ్యం పథకం మా ప్రభుత్వానికి ల్యాండ్ మార్కర్,గేమ్ చేంజర్ లాంటిది**
**గతంలో కుటుంబ పాలనతో రాష్ట్ర నష్టపోయింది**
**కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలను రాష్ట్రంలోని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా.**
**సుమారు 750 రోజుల పాలనలో ఒక గంట సెలవు తీసుకోలేదు**
**కోదాడలో గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు బాధితులకు అండగా ఉంటాం**
**కర్ర రాజేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం.**
**కోదాడలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



కోదాడ , మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఈనెల 11న జరగనున్న అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ను క్లీన్ స్వీప్ చేయబోతున్నామని, ఈనెల 16న కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్లు, వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేస్తారని, బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలకు ఓటు వేస్తే అది వృధా అవుతుందని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడలోని పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వేవ్ నడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు మంత్రివర్గం ఆధ్వర్యంలో ప్రజా పాలన నిజాయితీగా, నిర్బద్ధతతో పనిచేస్తుందన్నారు. గతంలో కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రం ఎంత నష్టపోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనతో మంచి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల తో ప్రజలు (మిగతావార్త 2వ పేజీలో

## మార్పు కోసం టిఆర్ఎల్డి పార్టీ కృషి

### రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్



**నల్గొండ, మేజర్ న్యూస్:** తెలంగాణలో మార్పు కోసం టిఆర్ ఎల్ డి పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలపై దిలీప్ కుమార్ పేర్కొన్నారు. నల్గొండలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15 మంది అభ్యర్థులు తమ పార్టీ నుండి పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. టి ఆర్ ఎల్ డి పార్టీ ఫుట్ బాల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. లక్ష్యం కోసం లక్ష సైనికుల పేరుతో మా యువజన విభాగం ఆధ్వర్యంలో వినూతన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు తెలిపారు. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులతో కలిసి ఈ కార్యక్రమం చేస్తున్నామని నిరుద్యోగులకు ఆర్మీలో ఉద్యోగ అవకాశాల పట్ల అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ లేనిదే ఏ పని జరగడం లేదని అవినీతి మీద పోరాటం చేయడమే మా పార్టీ లక్ష్యమని అందుకే యువతను రాజకీయంలోకి తీసుకురావడం కోసం కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పార్టీ రైతు ప్రాధాన్యత ఇస్తుందని, అదేవిధంగా నల్గొండ లోనూ జాబు మేళ పెడతామని మార్పు రావలసిన అవసరం ఉందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ సాధించుకుంటే ఏమి అభివృద్ధి జరగలేదన్నారు. ఫోన్ టాపింగ్ ను వ్యక్తిగత రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేయడం సరైంది కాదన్నారు. విఆర్ఏ సమయంలో దుర్వినియోగం చేయడం సరైంది కాదన్నారు. ఆయన వెంట టి ఆర్ ఎల్ డి జిల్లా అధ్యక్షులు నందిపాటి జానయ్య, అధికార ప్రతినిధి గౌర బీరప్ప తదితరులు ఉన్నారు.

## పోలీస్ వాహనాల నిర్వహణ పక్కాగా ఉండాలి:సూర్యాపేట ఎస్పీ నరసింహ



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నందు పోలీసు వాహనాలు నడుపుతున్న. డ్రైవర్లుకు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహా ఐపిఎస్, సఫారీ యూనిఫామ్స్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు వాహనాలను మంచి కండిషన్లుతో ఉంచాలని వాహనాల నాణ్యత వచ్చేలా నిర్వహణ చేయాలని సూచించారు. పౌరులకు పోలీసు సేవలు అందిం చడంలో పోలీసు వారిని సంఘటన స్థలాలకు, బాధితుల వద్దకు చేర్చడంలో వాహనాలు,డ్రైవర్స్ కి సిబ్బంది కీలక విధులు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణ సమయపాలనతో పని చేయాలని, వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు రక్షణ చర్యలు పాటించాలని కోరారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం. ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఎస్ఐ సురేష్, పోలీస్ సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం

**బీబీనగర్,మేజర్,న్యూస్:** హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన గౌడ ప్రజాప్రతినిధులు సన్మాన కార్యక్రమంలో భాగంగా గురువారం బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ని గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంజాల జాహింద్ గౌడ్,బండారు ఆగమయ్య గౌడ్,పంజాల యాదగిరి గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,పంజాల పెంటయ్య గౌడ్,పంజాల ఈశ్వర్ గౌడ్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

చండూరు, మేజర్ న్యూస్:



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత పిలుపునిచ్చారు. చండూరు పట్టణ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేస్తూ రానున్న రజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పథకాలను వివరించారు.రోడ్లు, డ్రైనేజీలు,వీధి లైట్స్ ఏర్పాటు చేయిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు.వివిధ సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి ముందు ఉంటాననీ అన్నారు. చండూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడి శ్రీనివాసులు , కోడి వెంకన్న , పున్న సైదులు , సోము లింగస్వామి, భూతరాజు ఆంజనేయులు, కిరణ్ పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

కల్పించవలసిన మౌలిక సదుపాయాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించు ప్రతి అధికారి ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటిస్తూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి, ఓటర్లకు లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలతో మానిటరింగ్ ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ స్టేషన్లో వికలాంగులు, వయో వృద్ధులు, నడవలేని వారికి వీల్ చైర్ ఏర్పాటు చేయాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్లో వెలుతురు సరిగా ఉండే విధంగా లైట్ ఏర్పాటు చేసుకోవాలని, పోలింగ్ ప్రదేశంలో 100 మీటర్ల డిస్టెన్స్ పాటించాలని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు వివరించాలని అన్నారు అనంతరం తిరుమలగిరిలో పోలింగ్ స్టేషనులను, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, తహసిల్దార్ హరికృష్ణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట సావరం పై దాడి, నలుగురు వ్యక్తుల అరెస్ట్

తుర్కపల్లి మేజర్ న్యూస్: చట్ట వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వ్యక్తుల పై ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని, ఎంతటి వారినైనా సహించేది లేదని, ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ హెచ్చరించారు. గుంుంవారం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామ శివారులోని ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆయన మాట్లా డుతూ,... మాదాపురం గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఉన్నారన్న సమాచారం మేరకు సావ రానికి వెళ్లి భూక్య మంగ్య, లకావత్ రమేష్, చిలుకూరి వెంకటేష్, యాట రవి లను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు .వారి వద్ద నుండి 9140 రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## చింతల చంద్రారెడ్డి ఇంటింటా ప్రచారం



హాలియా మేజర్ న్యూస్. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతల చంద్రారెడ్డి తమ శ్రేణులతో ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల దీప్తి చంద్రారెడ్డి, పులిమామిడి సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి, అలుగుల వెంకట్ రెడ్డి, కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,గడ్డం రమణయ్య, ఏసురాజు, కిషోర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు క్లీన్ స్వీప్ చేయబోతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

సంతృప్తికరంగా ఉన్నారని, వారి జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొస్తున్నాయి అన్నారు. మా ప్రభుత్వం వచ్చాక తాను పౌరసరపాల శాఖ మంత్రిగా దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 13,600 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో 3 కోట్ల 17 లక్షల మందికి ప్రతి నెలా 6 కిలోల ఉచిత సన్న బియ్యం అందిస్తున్నాం అని, ఇది మా ప్రభుత్వ ల్యాండ్మార్క్ గేమ్ ఛేంజర్ స్కీమ్ అన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారి ఇంత పెద్ద స్థాయిలో సన్న బియ్యం పంపిణీ జరుగుతోంది ఒక తెలం గాణలో నే నని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోగా, కనీసం కుటుంబ సభ్యులను చేర్చే అవకాశం కూడా కల్పిం చలేదు అని విమర్శించారు. ) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అర్హులందరికీ కార్డులు ఇచ్చి పాత కార్డులో లేని పేర్లను కూడా చేర్చామని,ఎలాంటి పైరవీలు , రాజకీయాలు లేకుండా, పార్టీ భేదం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేసాం అని తెలిపారు. చేసాంఉచిత విద్యుత్,ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,మెరుగైన విద్య, వైద్య, తో మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నామని,ఈ సంక్షేమశీ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల స్పష్టమైన సానుకూల వాతావరణం ఏర్పడింది అని పునరుద్ఘాటించారు.కాంగ్రెస్ కౌన్సిలర్లు, చైర్మన్లను గెలిపిస్తేనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పట్టణాలకు మరింత నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది అనితెలిపారు.కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, మున్సిపాలిటీల్లో 100 శాతం ఫలితాలు సాధించబోతున్నట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా 26 కోట్లతో కొత్త ఆసుపత్రి భవనం,సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు,200 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజ్,ఆధునిక బస్ స్టాండ్, బస్ డిపో,కోదాడ--హైదరాబాద్ ఏసీ బస్ షటిల్, బాలాజీనగర్లో రూ.50 కోట్ల తో జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణం జరుగుతున్నాయి. అదేవిధంగా హుజూర్నగర్లో అగ్రికల్చరల్ కాలేజీ, రెండువేల ఇళ్ల తో మోడల్ కాలనీ, ప్రభుత్వ కార్యాలయాలు,కొత్త కళాశాల లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోదాడ,హుజూర్నగర్,నేరేడుచర్ల మున్సిపాలిటీలను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు.రైతులకు సన్న వడ్ల సాగు ప్రోత్సాహకంగా క్వింటాల్కు 500 బోనస్ ఇస్తూ, రైతులకు మేలు చేస్తూనే ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం అన్నారు.ఫిబ్రవరి 11న ప్రతి ఓటరు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కౌన్సిలర్లు ఇచ్చే హామీల అమలు బాధ్యత నాది అన్నారు.ఇటీవల మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇటీవల కోదాడలో కొందరు పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని,వారి నిజస్వరూపం ఏంటో బయటపడిందని, ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విలేకర్ల సమావేశంలో పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్కె బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, రామినేని శ్రీనివాసరావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రజనీకాంత్, దావల్ తోపాటు పలు నాయకులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యులు కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పట్ల ప్రజలకు ఇంకా నమ్మకాన్ని పెంచుతాయన్నారు. ప్రభుత్వ వైద్యులు నూటికి నూరు శాతం అంకితభావంతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించవచ్చని, ముఖ్యంగా ప్రాథమిక వైద్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాలల వైద్యులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తే ఉత్తమ సేవలు అందించవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల నుండి ప్రోటోకాల్ ప్రకారమే రిఫరల్ కేసులను పంపించాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాథ్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ, నల్గొండ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ జె .సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన సూపరింటిండెంట్ నేత నరసింహారావు, సూర్యాపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ తదితరులు మాట్లాడారు.ఈ సమావేశాని ఉమ్మడి నల్గొండ జిల్లా పిహెచ్సీలు, ఏరియా ఆసుపత్రులు, వైద్య కళాశాల అధిపతులు హాజరయ్యారు.

# ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధి చేస్తా

## సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములు

మోత్కూర్, మేజర్ న్యూస్:మోత్కూర్ మున్సిపాల్టీ ప్రజలు ఆశీర్వాదించి 8 వవార్డులో తనను గెలిపిస్తే అన్ని విధాలా వార్డును అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం చెందిన ఆ వార్డు అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములు అన్నారు. గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలలో పాలకులను నిలదీసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ అవినీతి రహిత పాలన కమ్యూనిస్ట్ ల తోనే సాధ్యమని అన్నారు. అవకాశ వాదులను అవినీతి పరులను ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 11 వార్డులలో సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థులను, 8 వ వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములు గారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ



రాములమ్మ,మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు వనం శాంతి కుమార్,కూరపాటి రాములు, గుండు లక్ష్మి, కందుకూరి నర్సింహ, పోచం లక్ష్మణ్, కూరపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి .. అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### బిఆర్ఎస్ పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి నరసింహ



భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్: వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పోచంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి నరసింహ అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు లోని రాంనగర్ ,పద్మా నగర్ కాలనీలలో ఇంటిం టికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లను వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కర్నాటి అంజమ్మ, వేముల సుమన్ గౌడ్, కర్నాటి విగ్నేశ్వర్, కర్నాటి పాండు, గోలి యాదమ్మ, కళ్యాణి, గంజి వెంకటేశ, రూప, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఆర్థిక మోసాలకు చెక్కు

### తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గౌడ వెంకటేష్



గరిడేపల్లి, మేజర్ న్యూస్: గరిడేపల్లి మండలంలోని కోనాయి గూడెం వెలిదండ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరా భ్యాసంపై కళాజాతర బృందం ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గౌడ వెంకటేష్ మాట్లాడుతూ బ్యాంకుల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. భీమా పథకాలు, పంట రుణాలు, బంగారు రుణాల సరైన విని యోగంతో ఆర్థిక భద్రత సాధ్యమవుతుందన్నారు. సైబర్ నేరాల్లో ప్రజలు అప్రమత్తమై ఉండాలని మీ బ్యాంకు ఖాతా వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలియని వారు ఎవరికి చెప్పకూడదని సూచించారు ఈ కార్యక్రమంలో కళాజాత ప్రదర్శన కళాకారులు విభూతి శ్రీనివాసరాజు విప్పా ఏడుకొం డలు ప్రదర్శించిన మ్యాజిక్ షో జానపద గీతాలు ప్రజల నవ్విస్తూ ప్రధా నమంత్రి జీవనజ్యోతి భీమా ప్రధానమంత్రి సురక్ష బీమా ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ బ్యాంకు స్కీములు రైతు రుణాలపై తక్కువ వడ్డీ వర్తించే ఎన్నో సూచనలు కళాజాత ప్రదర్శనలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్, క్యాషియర్ అప్పల నాయుడు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తా

### - కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బత్తుల శ్రీనివాస్



తిరుమలగిరి, మేజర్ న్యూస్ : తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే వార్డు ను అన్నిరం గాల్లో అభివృద్ధి చేస్తానని బత్తుల శ్రీనివాస్ తెలిపారు. గురువారం 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులతో,కార్యకర్తలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చెయ్యి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొ జు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, హీరు నాయక్, సురేష్, గంటా అమరేందర్ రెడ్డి, అంజయ్య,శేఖర్, పాల్గొన్నారు.

## గెలిపించండి అభివృద్ధి చేస్తా



తిరుమలగిరి, మేజర్ న్యూస్: తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపిస్తే వాడు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని, వార్డులోని సమస్యలను పరిష్కరిస్తూ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దానయ్య, బిక్షం, సోమన్న, పాల్గొన్నారు.

## కమిషన్ల పార్టీ కాంగ్రెస్ ను మున్సిపల్ ఎన్నికల్లో ఓడించండి



చిట్యాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ప్రతి పనిపై అత్యధికంగా కమిషన్లు తీసుకుంటూ కమీషన్ల పార్టీగా మారిందని మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి నాయకుడు భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు భూర నరసయ్య గౌడ్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని ముప్ప నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెన్షన్ డబ్బులను రెండు సంవత్సరాల నుండి ఇవ్వకుండా ఇబ్బంది పెడు తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పనిలో 30 శాతం కమిషన్ చివరకు వైన్ షాప్ లపై సీసకు పది రూపాయల కమిషన్ వసూలు చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు అవినీతి చేశా రంటూ విమర్శించుకోవడమే సరిపోతుంది తప్ప ప్రజా సమస్యలు పట్టిం చుకోవడంలేదని అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న హైవే పనులు కేంద్ర ప్రభుత్వ నిధుల తోటి జరుగుతున్నదని, మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని అందువల్ల మున్సిపాలిటీలోని11 వార్డులలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల నరేష్, మాస శ్రీనివాస్ ,కూరేళ్ల శ్రీను, గంజి గోవర్ధన్, పల్లె వెంకన్న వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కవాతు



తిరుమలగిరి, మేజర్ న్యూస్: తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకై నాగారం సర్కిల్ పరిధిలోని పోలీసులు సీఐ డి.నాగేశ్వరావు ఆధ్వర్యంలో తిరుమలగిరి చౌరస్తాలోని నాలుగు కూడలిలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి,నాగారం, అర్వపల్లి ఎస్సైలు, ఏఎస్ఐలు, కానిస్టేబుల్ లు, మహిళా కానిస్టేబుల్ లు, పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

### - బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నాగన్న



తిరుమలగిరి మేజర్ న్యూస్ : తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏడవ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ఓటు వేసి అధిక మెజారితో గెలిపించాలని 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎనుగుల నాగన్న కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కిషోర్ హయంలోనే తిరుమలగిరి మున్సి పాలిటీ అభివృద్ధి జరిగిందని అన్నారు. నన్ను గెలిపిస్తే వార్డు సమస్యలు పరి ష్కరించి, వార్డులోని ప్రజలందరూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వార్డు ఇంచార్జి విష్ణు వర్ధన్ రెడ్డి, లావుడ్యా వెంకన్న, శోభన్ బాబు, రాజమల్లు,వెంకట్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ అవగాహన ర్యాలీ

కనగల్, మేజర్ న్యూస్: కనగల్ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి శీతాకాల శిబిరంలో భాగంగా నాగార్జున ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 మరియు యూనిట్ 5 విద్యార్థులు డ్రగ్స్ వాడకం, మద్యపానం, ప్లాస్టిక్ వాడకం పైన సేంద్రియ వ్యవసాయం పైన ప్లకార్డులతో స్లోగన్లతో అవగాహన ర్యాలీని నిర్వహించారు అనంతరం గ్రామంలోని శ్రీ పార్వతి బండి రామలింగేశ్వర స్వామి ఆలయం లో మరియు ఆలయ పరిసర ప్రాంతంలో పిచ్చి మొక్కలను తీసివేసి విద్యార్థులు శుభ్రపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో కనగల్ గ్రామ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ గ్రామ పంచాయతీ సెక్రటరీ వీరబాబు మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ 3 మరియు యూనిట్ 5 ల ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, డా. ఆదె మల్లేషం మరియు వార్డు మెంబర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు నార్కెట్ పల్లి మండల కేంద్రంలో తాపీ మేస్త్రిల ఆధ్వర్యంలో కరపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విబ్జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తాపీ మేస్త్రీ సంఘం



మండల అధ్యక్షుడు మంద ఎల్లయ్య, కార్యదర్శి బొల్లెద్దు సైదులు, కుక్కల వెంకన్న, మంద వెంకటేశ్వర్లు,చిరుమర్తి లింగస్వామి,ముత్యాలు, లింగస్వామి, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్గా గెలిపించండి.. సమస్య లు పరిష్కరిస్తా



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు కౌన్సిలర్ గా తనని గెలిపిస్తే వార్డు సమస్యలను పరిష్కరిస్తానని చ లపాటి శివ అన్నారు. గురువారం వార్డులో పార్టీ పెద్దలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంపిటిసి అంబటి కర్ర శ్రీనివాస్, కందర బోయిన వీరస్వామి, వేలాద్రి, అంబడీకర్ర వెంకటేష్, రాయపూడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అరుణ్ జన్మదిన వేడుకలు



**నల్గొండ, మేజర్ న్యూస్:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కుమారుడు బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్ బర్త్ డే సందర్భంగా గురువారం నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బర్త్డే వేడుకలు బీసీ సంక్షేమ హాస్టల్ వద్ద నిర్వహించారు. బీసీలకు గత 70 సంవత్సరాల పరిపా లనలో జరుగుతున్న అన్యాలను వెలిగెత్తి చాటుతూ ప్రతి పార్టీ బీసీలకు మోసం చేస్తూ అధికారం అనుభవిస్తూ జరుగుతుందని బీసీ సంఘం నాయ కులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. చట్టసభల్లో 2029 లో జరిగే ఎన్నికల్లో ఆర్. అరుణ్ నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాల ఫలితం ఏర్పడి 72 అసెంబ్లీ సీట్లు బీసీలను గెలిపించే విధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసి ముందుకు పోదామని ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దూర్పు లక్ష్మీనారాయణలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సం ఘం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండే వెంకటేశ్వర్లు, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ బక్క తట్ల వెంకన్న విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హరిబాబు యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లి పోయిన సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం అని ఇప్పర్తి సర్పంచ్ చీమల రాజు యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఇజిఎస్) కింద ఫీడర్ ఛానల్ పనులను ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీడర్ ఛానల్ ద్వారా గ్రామంలోని రైతులకు నీటి సౌకర్యం మెరుగుపడి వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనులను పారద ర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి కార్మికుడికి పని అందేలా చర్యలు తీసు కుంటాం అని తెలిపారు.అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలు, వీధిదీపాల ఏర్పాటు మరియు మరమ్మతులపై చర్చిం చారు. గ్రామప్రజలు ఉంచినసమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనిమల్ల మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి బండ లింగస్వామి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రగోని పద్మ, మాజీ సర్పంచ్ అంతటి సత్తయ్య గౌడ్ పాలకవర్గ సభ్యులు బొజ్జమారయ్య, బొజ్జ మహేశ్వరి, జిల్లా స్వామి, పులకరం కిరణ్, బొజ్జ పుష్పలత, బొజ్జ సైదులు, గాదే సురేష్, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదరించి... గెలిపించండి
## కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మంగళపల్లి లావణ్య రమేష్



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** తనను ఆదరించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని మున్సిపల్ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మంగళపల్లి లావణ్య రమేష్ అన్నారు.గురువారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తడక రమేష్, మక్తల వెంకటేష్ ,బిట్ల గణేష్, బాలయ్య రమేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహా ప్రతిష్టాత్మక శంకుస్థాపన: చేసిన ఎమ్మెల్యే వేముల



**కట్టంగూర్, మేజర్ న్యూస్:** కట్టంగూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులకు గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పకృతి మిత్ర అవార్డు తీసుకున్న కిరణ్ పల్లవి, దంపతులు



**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్:** గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న పకృతి వికృతి వాట్సప్ గ్రూపులలో తొలిసారి ప్రకృతి మిత్రుల అవార్డు అందజేయడంలో అందులో మా కుటుంబానికి రాగ పని కిరణ్ పల్లవివాళ్లకి దంపతులకు అందులో స్థానం దగ్గర అన్నారు. ప్రకృతి మిత్ర అవార్డు వాట్సప్ గ్రూపులో అడ్మిన్ కర్నాటి శ్రీను కుమార్ జిజ్ఞాసి, పర్యావరణ ప్రేమికులు మిట్టపల్లి సురేష్ గుప్తా చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఇలాంటి సహజ ప్రకృతి బద్ధమైన జీవనశైలి ఇక ముందు కూడా కొనసాగిస్తామని ఇచ్చిన హౌతుల సాక్షిగా జరిగిన సామూహిక ప్రతిజ్ఞలో పాల్గొనడం జరిగింది.కార్యక్రమంలో దంపతులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కామినేని వైద్య కళాశాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని సందర్భంగా నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని కామినేని ఆసుపత్రిలో క్యాన్సర్ నివారణ పై పేషంట్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం నార్కట్ పల్లి పట్టణంలో కామినేని మెడికల్ కళాశాల వైద్య సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డైరెక్టర్ లూథర్ మాట్లాడుతూ క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే నివారించడానికి మందులు వచ్చాయని ఎలాంటి లక్షణాలు కనిపించినా ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుని వైద్యం మొదలుపెడితే మనిషి ప్రాణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యాన్సర్ ను నివారించుకోవచ్చుఅన్నారు.ఇలాంటి అంశాలపై గ్రామస్థాయి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ రామ్మోహన్. అబ్దుల్. శ్రీధర్. కాలేజీ విద్యార్థి విద్యార్థులు ర్యాలీలో భారీగా పాల్గొన్నారు.

# న్యాయవాది స్వప్న హత్యకు నిరసనగా విధులు బహిష్కరణ



**కోదాడ,మేజర్ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టులో పని చేస్తున్న యువ మహిళా న్యాయవాది స్వప్న ను అతి కిరాతకంగా హత్య చేయడాని తీవ్రంగా ఖండిస్తూ గురువారం నాడు కోదాడ కోర్టులో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ ఒక న్యాయవాది న్యాయంగా తనకు రావాల్సిన హక్కుల కోసం కుటుంబంలోనే పోరాడుతుంటే పోలీసులు, రాజకీయ పెద్దలు ఆమెకు సహకరించక పోవడం,ఉదాసీనంగా వ్యవహరించడం వలన నేడు ఆమె హత్యకు గురైందని ఆయన ఆరోపించారు. సమాజంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని,వారు చట్టాన్ని, న్యాయాన్ని కాపాడడం కోసం పనిచేస్తున్న క్రమంలో అనేక దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కొంటున్నారని, న్యాయవాదులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు యడపల్లి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరావులు, వి.ధనలక్ష్మి,కరీం, నయిమ్,హుస్సేన్, చలం,కె.మురళి, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, ఈదుల కృష్ణయ్య,వి.రంగారావు, రామిరెడ్డి,రంజాన్ పాషా,బాలయ్య, రహీం,పాషా,హేమలత, భవాని,శిల్ప,మంద వెంకటేశ్వర్లు,వీరభద్రరావు,గోవర్ధన్,ముల్క వెంకటరెడ్డి,దొడ్డ శ్రీధర్, రియాజ్, మీరా,శరత్, నాగరాజు, శ్రీనివాస్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్లో ప్రవేశాల దరఖాస్తులు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు (మోడల్ స్కూల్) దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్. అమ్తుల్ జమల్ అస్రా ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్య సంవత్సరం గాను ఆరవ తరగతికి 100 సీట్లు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు కాళీ సీట్ల భక్తికి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందని, ఫిబ్రవరి 28 లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఏప్రిల్ 19. ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



తుర్కపల్లి , మేజర్ న్యూస్: తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయ ఆవరణలో తపాస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంఈఓ మంజుషారాణిఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు బండ మంజుల, ప్రధాన కార్యదర్శి కట్టగూరి సైదులు, సంఘ బాధ్యులు సుభాషిని, శ్రీనివాస్, విజయ్‌కుమార్ ,వీణ,లక్ష్మణ్, ప్రశాంత్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుట్ట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గొంగిడి సునీత



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** గురువారం రోజు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లోని 2,3,4,5, 11వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్ర రెడ్డి, బిఆర్ఎస్ మైలార్ గూడెం సర్పంచ్ మా రెడ్డి కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోత్కూరు అభివృద్దే ధ్యేయం ఎమ్మెల్యే సామేల్



మోత్కూర్,మేజర్ న్యూస్: మోత్కూరు మండలాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మోత్కూరు పట్టణంలోని బిక్కేరువాగులో గత ఏడాది నీరు లేక రైతులు త్రీవ ఇబ్బందులు పడ్డారని, ఆ విషయం తన దృష్టికి రాగానే గంధమల్ల రిజర్వాయర్ నుండి మోత్కూరు నీరు అందించానన్నారు. ఈ వేసవిలో కూడా రైతులు ఇబ్బందులు పడకుండా బిక్కేరు వాగు ద్వారా నీరు అందించే విధంగా చర్యలు చేపడతానని పేర్కొన్నారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తానని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, మిత్రపక్షమైన సిపిఐ అభ్యర్థులను 12 వార్డులలో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ గా గెలిపించండి.. సమస్య లు పరిష్కరిస్తా.



కోదాడ, మేజర్ న్యూస్: కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు కౌన్సిలర్ గా తనని గెలిపిస్తే వార్డు సమస్యలను పరిష్కరిస్తానని చ లపాటి శివ అన్నారు. గురువారం వార్డులో పార్టీ పెద్దలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంపిటిసి అంబటి కర్ర శ్రీనివాస్, కందర బోయిన వీర స్వామి, వేలాద్రి, అంబడీకర్ర వెంకటేష్, రాయపూడి వెంకటనారాయణపాల్గొన్నారు.

## మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



కోదాడ, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, తనను గెలిపిస్తే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు అభ్యర్థి కందుల కోటేశ్వరరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 14వ వార్డ్ లో గురువారం విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని, ఓటు వేసి ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, ప్రజలు ఈసారి తనకు మద్దతు తెలపాలని కోరారు. అవార్డు ప్రజలు పాల్గొన్నారు. రామినేని శ్రీనివాసరావు వీధుల కృష్ణయ్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చా



**కోదాడ, మేజర్ న్యూస్:** తన భర్త వాడపల్లి వెంకటేశ్వర్లు ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని 23వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారశీలో భాగంగా గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. వార్డు లో వాడపల్లి చేయగా మిగిలిన అభివృద్ధి పనులను తాను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రంగమ్మకు వార్డులో ప్రజలు నీరాజనం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి ఓరుగంటి పాండు, వాడపల్లి స్టాలిన్, లింగయ్య సమన్వయకర్తలు నల్లపాటి శ్రీనివాస్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగింది. గురువారం భక్తులు ఆలయానికి ఏ కోజం నుంచే చేరుకొని బారులు తీరారు. అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు, చీరే సారే ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఇది ఇలా ఉంటే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు, ఫణి కుమార్, సిబ్బంది ఉన్నారు.

# పాఠశాలలో వేప చెట్టును నరకడాన్ని అడ్డుకున్న గ్రామస్తులు



**బీబీనగర్,మేజర్ న్యూస్:** ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వేప చెట్టును కొంతమంది ప్రజాప్రతినిధులు రాజకీయ ప్రయోజనాల కోసం వేప చెట్టును నరకడాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు.ఈ సంఘటన మండలంలోని జియాపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. దాదాపు 70 సంవత్సరాల వయస్సు గల అతిపెద్ద వేప చెట్టు ను గ్రామ ప్రజాప్రతినిధుల అండదండలతో కొంతమంది వేప చెట్టును నరకడానికి ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మన్నే రాజేశ్వర్,భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిచెలిమే శ్యామ్ తో పాటు గ్రామ వార్డు సభ్యులు,ప్రజలు సంబంధిత ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు వేప చెట్టు నరకడాన్ని అడ్డుకున్నారు.వేప చెట్టు నరకడం పర్యావరణానికి, ఆరోగ్యానికి, ఆధ్యాత్మికంగా హానికరమని అన్నారు.హిందూ సాంప్రదాయంలో వేపను దుర్గాదేవి స్వరూపంగా, అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారని అలాంటి వేప చెట్టును నరకడానికి ప్రయత్నించడం పట్ల తీవ్రంగా ఖండించారు. కనీసం గ్రామసభలో తీర్మానం చేయకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇవ్వకుండా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేపచెట్టు నరికే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు.ఇలాంటివి మరొకసారి పునరావృతం కాకుండా చూడాలని ఫారెస్ట్ అధికారులను కోరారు.

# స్పర్శ కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**
గరిడేపల్లి కెజిబివి స్కూల్ నందు విద్యార్థులకు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "వివక్షను అంతం చేయడం :గౌరవాన్ని కాపాడటం" అనే నినాదంతో స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 13. 02 2026 నిర్వహించడం జరుగుతుంది. డాక్టర్ వి నరేష్ గారుమాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, చెవులపై ,వీపుపై ,ఎదపై నొప్పిలేని బొడిపెలు, అరచేతులు అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం, కంటి రెప్పలు వాల్చలేకపోవడం, చేతి వేళ్ళు కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తల కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎండిటి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ ఎన్. అంజయ్య గౌడ్, ఎస్ ఓ శైలజ ఉపాధ్యాయులు, ఏఎన్ఎం లు కవిత, అంజలి ఆశా ఉమా పాల్గొన్నారు.

## ఆశీర్వదించి... గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాత్క శంకర్ యాదవ్**



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 5వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తనను ఆశీర్వదించి గెలిపించాలని 5వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాత్క శంకర్ యాదవ్ అన్నారు. గురువారము వారు వార్డులో ఇంటింటికి తిరుగుతూ తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.వార్డు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం గా పనిచేస్తానని అన్నారు. పట్టణాలు గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలనను అందిస్తుందని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించి పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. 5వ వార్డులో మౌలిక వసతులు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు లోని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్,నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ , మోటే రాజు, నరసింహ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రుద్రాభిషేకం

**శివ స్వాములకు బిక్ష, గురువులకు ఘన సన్మానం**



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండల పరిధిలోని చామ్లెడ్ గ్రామం గురువారం శివనామస్మరణతో మారుమోగింది. స్థానిక శ్రీ ఉమా మహేశ్వర స్వామి సన్నిధిలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. లోక కల్యాణార్థం స్వామివారికి వేద మంత్రోచ్చారణల మధ్య రుద్రాభిషేకం జరిపించారు. పంచామృతాలతో నిర్వహించిన ఈ పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల నుండి విచ్చేసిన శివ స్వాములకు భక్తుల సహకారంతో బిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. మాల ధారణలో ఉన్న స్వాములందరికీ పవిత్ర వాతావరణంలో భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో భాగంగా చామలేడు శివ స్వాములకు మార్గదర్శకులు, ఆధ్యాత్మిక గురువులైన అనేపర్తి శివాజీ పంతులు గారిని శివ స్వాములందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక మార్గంలో తమను నడిపిస్తున్న గురువుగారి సేవలను కొనియాడుతూ, ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చాటుకున్నారు. భక్తిరస పూరితమైన ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల గ్రామస్థులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి సీఎం కప్ పోటీలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని మండల ప్రత్యేక అధికారి,జిల్లా పంచాయతీ అధికారి కె.శంకర్ నాయక్ అన్నారు .గురువారం నియోజకవర్గ స్థాయి సీఎం కప్--2025 రెండవ ఎడిషన్ క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నియోజకవర్గ స్థాయి వివిధ మండల అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు.యువతలో ఆరోగ్యకర జీవనశైలి, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం కబడ్డీ,వాలీబాల్ క్రీడలకు టాస్ వేసి,క్రీడాకారులతో కొద్దిసేపు ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగుల యుగంధర్ రెడ్డి,మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం, ఇంచార్జి ఎంపీఓ మేకల విజయ భాస్కర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి రాజశేఖర్ రెడ్డి,పిఈటిలు విద్యాసాగర్, సుధాకర్ రెడ్డి, బాలరాజు, నాగమణి,వివిధ మండలాల అధికారులు,పిఈటిలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలో జిల్లా స్థాయికి ఎంపికైన వేదశ్రీ



**మునగాల, మేజర్ న్యూస్:** కోదాడలోని బాలుర పాఠశాలలో గురువారం నిర్వహించిన సీఎం కప్ చెస్ విభాగంలో నియోజకవర్గస్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మునగాలలోని ట్రినిటీ స్కూలులో ఐదవ తరగతి చదువుతున్న బంగారపు వేదశ్రీ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనందుకు ఎంపీడీవో దీన్ దయాల్ రమేష్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, పిడి ఎస్.కె అన్వామ్, ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ జాకబ్ రాజు, కరస్పాండెంట్ వనజ, ఉపాధ్యాయులు బృందం ఆమె ను అభినందించారు.

## సంతోష్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం



**కట్టంగూర్, మేజర్ న్యూస్:**కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద యర్కల సంతోష్ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో గౌడ ఆఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా కమిటీ, కట్టంగూర్ గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక సభ్యులు, కట్టంగూర్ గౌడ యువజన సంఘం సభ్యుల సహకారంతో సేకరించిన రూ. 55 వేల ఆర్థిక సహాయాన్ని గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ జిల్లా కోశాధికారి పోలగాని వెంకటేశ్వర్లుగౌడ్, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు యర్కల సత్తయ్యగౌడ్, గౌడ యువజన సంఘంం నాయకులతో కలిసి బుధవారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టిన కట్టంగూర్ గౌడ ఐక్యవేదిక ఉద్యోగులను, కట్టంగూర్ గౌడ యువజన సంఘం సభ్యులను గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోషియేషన్ జిల్లా కోశాధికారి పోలగాని వెంకటేశ్వర్లు గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు యర్కల సత్తయ్యగౌడ్, గౌడ సేవా సమితి నాయకులు చెనగోని శ్రీనివాస్ గౌడ్, గోపా జిల్లా జాయింట్ సెక్రెటరీ లు పెద్ది రమేష్ గౌడ్, పోగుల నగేష్ గౌడ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది చెడగొట్టే పని తప్ప.. బాగు చేసే పని కాదు

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

## వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం

**సూర్యాపేట టౌన్ మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీది బాగు చేసే పని కాదని చెడగొట్టే పని అని, కేసీఆర్ వస్తే బాగుండని ప్రజలంతా బలంగా అనుకుంటున్నారని, పదేళ్లలో చేసిన అభివృద్ధిని కొనియాడుతున్నారని, పట్టణాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం పట్టణంలోని పలు వార్డుల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని రెండేళ్ల కాంగ్రెస్ నాయకులు ఆగం చేస్తున్నరన్నారు. అభివృద్ధితో పాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారని, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయామని ప్రజలు భావిస్తున్నారన్నారు. మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండని కాంగ్రెస్ మాయగాళ్లను నమ్మినందుకు నట్టేట ముంచారన్నారు.మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలని మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. సూర్యాపేటమున్సిపాలిటీలోగులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. మిర్యాలగూడ సభలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికి జ్ఞానం పెరుగుతది.. కానీ రేవంత్ కు ఉన్న ఆ కాస్త జ్ఞానం సైతం పోయిందన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడు తుండని, సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వల్లెవేస్తున్నడన్నారు. ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా అర్థం లేని ఆరోపణలు సరికాదన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాలు కప్పిపుచ్చేలా రోత మాటలు మాట్లాడుతుంటే తెలంగాణ ఇజ్జత్ పోతుందన్నారు.గాంధీలా ఆమరణ దీక్ష చేసి కేసీఆర్ తెలంగాణ తెచ్చాడన్నారు. స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ని ప్రజలు జాతిపిత అంటున్నారన్నారు. రేవంత్ గతంలో చంద్రబాబు, నేడు సోనియాలే జాతిపితలని భవిష్యత్‌లో మోదీ కూడా జాతిపిత అవుతాడేమో అన్నారు. రేవంత్ అజ్ఞానంతో జ్ఞానం ఉన్న ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, నల్లగొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారని కానీ స్థాయి పెరిగినా అవే బూతులు అర్థంలేని ఆరోపణలన్నారు. సీఎంగా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుందని, ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బీఆర్ఎస్ కు మరింత బలం పెరుగుతుందని పేర్కొన్నారు.




## పెద్దకాపర్తి పాఠశాలకు బెంచీల బహూకరణ

**చిట్యాల, మేజర్ న్యూస్:**



చిట్యాల మండలం లోని పెదకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కామినేని దుర్గా కుమార్ నాలుగు లక్షల 50 వేల విలువగల 68 డ్యూయల్ డెస్క్ బెంచీలు గురువారం బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీఠం శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కామినేని దుర్గా కుమార్ ను పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని,విద్యార్థులు గ్రామ పెద్దల సమక్షంలో ఆయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేష్ , ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డ్ మెంబర్స్, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డి , ఏర్పుల నరసింహ , అజిత్ రెడ్డి , నీలకంఠ నరేష్ , నీలకంఠం లింగస్వామి, చంద్రమౌళి , చేకూరి గణేష్ , గంట్ల తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## ప్రతి పథకాన్ని ప్రతి ఇంటికి చేరుస్తాం

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:**



వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని 13 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భూక్య కౌసల్య అన్నారు. గురువారం వార్డు ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ ఇప్పటికే వార్డు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ప్రచారంలో వార్డు ప్రజలు తమ సొంత బిడ్డ వలె ఆదరించి ఆశీర్వదిస్తున్నారని ముఖ్యంగా మహిళలు, యువకులు, ఆడబిడ్డలు అండగా నిలుస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని వార్డులో ప్రతి ఇంటికి చేరవేస్తానని తెలిపారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య మహేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కస్పరాజు రమేష్, బుచ్చి రాములు, అశోక్, బలెంల ఉప్పలయ్య, విజయ్, రవి, సతీష్, బాబు, కౌసల్య, జ్యోతి, ధనమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేషశీ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం10 వ వార్డు అభ్యర్థి సిలువేరు శేఖర్, 11వ వార్డు అభ్యర్థి బొబ్బల సందీపరాంరెడ్డి,12 వార్డు అభ్యర్థి పందిరి గీతరమేష్ లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో డ్రెయినేజీ సమస్య, తాగునీటి సమస్యలు ఉన్నాయని, వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని, మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తనను విమర్శించడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. తాను 2014 నుంచి 2018 వరకు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 250 ఇండ్ల నిర్మాణాలు చేపట్టామని గుర్తుచేశారు.చిట్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని, అలాగే చిట్యాలలోని మహిళా సంఘాలకు రైస్ మిల్లును కేటాయిస్తామని హామీ ఇచ్చారు.చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు,పాటి మాధవ రెడ్డి,ఎద్దులపూరి కృష్ణ,పందిరి శ్రీనివాస్,రేముడల లింగుస్వామి, సీపీఎం నాయకులు శీల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో నిత్యారాధనలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరి పుణ్యక్షేత్రంలో గురువారం పంచనారసింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారులు గర్భాలయ ద్వారాలను తెరచి మూలవరులను హారతినిచ్చి కొలిచారు. పాలతో నిజాభిషేకం నిర్వహించాక, తులసి పత్రాలతో అర్చన చేపట్టారు. మహా ముఖమండపంలో అష్టోత్తరం, సువర్ణ పుష్పార్చన క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప జేసేందుకు శ్రీ సుదర్శన నారసింహ హోమం నిర్వహించారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు. సాయంత్రం అలంకార జోడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటణాలతో మాడవీధులలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభూలను కొలుస్తూ ప్రత్యేక ఆరాధన జరిపారు. దర్బారు సేవోత్సవంలో నిత్య ఆదాయం వెల్లడించారు.

## మునుగోడు కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంఎస్ఓ



మునుగోడు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను గురువారం మండల ప్రత్యేకఅధికారి జిల్లా పంచాయతీ అధికారి కె.శంకర్ నాయక్ ఎంపీడీఓతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని స్టోర్ గది, వంటగది, కూరగాయల శుభ్రపరిచే విధానం, భోజనం తయారీలను పరిశీలించి తనిఖీ చేశారు.విద్యార్థులకు అంది స్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని సిబ్బందినీ ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి,వారి చదువు, వసతి, ఆహార ఏర్పాట్ల గురించి అడిగి తెలుసు కు న్నారు. పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి,పాఠశాల ఎస్.ఓ వసంత, సిబ్బంది ఉన్నారు.

## దీర్ఘకాలిక రోగాలకు అద్భుతమైన వైద్యం ఆయుర్వేదం



చింతపల్లి, మేజర్ న్యూస్: మన పురాతన వైద్య విధానమైన ఆయుర్వేదంలో దీర్ఘకాలిక రోగాలకు అద్భుతమైన వైద్యం కలదని అందరూ ఉపయోగించుకోవాలని డాక్టర్ . ఇందిరా తెలియజేశారు. ప్రతినెల మొదటి గురువారం చింతపల్లి సాయిబాబా గుడిలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బిపి ,షుగర్లకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సుమారు వందమంది భక్తులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మంచుకంటి .ధనుంజయ, తడకమళ్ళ .శ్రీనివాస్ , వైద్య సిబ్బంది డి .రాములు పాల్గొన్నారు.